
గంభీరావుపేట: గోరంటాలలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు


సిరిసిల్ల టౌన్: పట్టణంలోని విద్యానగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ


సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


రుద్రంగి: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

# జోరందుకున్న ప్రచారం

- అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు
- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు

లోక్‌సభ ఎన్నికల ప్రచారం జిల్లాలో జోరందుకున్నది. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్నారు. కారు గుర్తుకే ఓటేసి కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.

*– సిరిసిల్ల టౌన్, కోనరావుపేట/ ముస్తాబాద్/ సిరిసిల్ల రూరల్/ రుద్రంగి/ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 29*


వీర్నపల్లి: కారు గుర్తుకే ఓటేయాలని భూక్యాతండాలో ఉపాధిహామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న వినోద్‌కుమార్ సతీమణి మాధవి

• సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో సోమవారం ఆయా వార్డుల ప్రజాప్రతినిధులు, వార్డు కమిటీల అధ్యక్షులు గడపగడపకూ వెళ్లి ప్రచారం చేశారు. స్థానిక విద్యానగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

• కోనరావుపేట మండలం ధర్మారంలో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా స్థానిక నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇక్కడ నేతలు పరశురాములు, గంగుల ప్రశాంత్, చంద్రయ్య, గోపాల్‌రావు, నాగరాజు ఉన్నారు.

• రుద్రంగి మండల కేంద్రంలో నాయకులు, మహిళలతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం ఇంటింటా ప్రచారం చేశారు. కేసీఆర్ సారథ్యంలో అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేశ్, దయ్యాల నారాయణ, గంగారెడ్డి, నరేశ్, మోహన్, తదితరులు ఉన్నారు.

• ముస్తాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలను పార్టీ శ్రేణులు ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ ఎంపీపీ జనగామ శరత్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు కల్వకుంట్ల గోపాల్ రావు, అక్కరాజు శ్రీనివాస్, చీటి వెంకటనర్సింగరావు, బత్తుల అంజయ్య, యాది మల్లేశ్‌యాదవ్, ఏనుగు విజయరామారావు, కొమ్ము బాలయ్య, సర్వర్ పాషా, సాదుల్‌పాషా, సంతోష్‌రావు, అన్వర్, గూడూరు భరత్, అన్వర్, కృష్ణ, తదితరులు ఉన్నారు.

• తంగళ్లపల్లి మండల కేంద్రంతోపాటు చీర్లవంచలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ ఎంపీపీ పడిగెల మానస, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, నాయకులు బండి జగన్, బియ్యాల కొండల్‌రావు, కోడి అంతయ్య, ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జక్కుల రవీందర్, పడిగెల రాజు, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్, వెల్పుల నర్సయ్య, కోడం సంధ్యారాణి, సద్ద రోజా, క్యారం జగత్, భానుమూర్తి, రమేశ్, రంగు ప్రసాద్, నేరెళ్ల అనిల్‌గౌడ్, కందుకూరి రామాగౌడ్, చందు, సంతోష్, మహేశ్, అరవింద్, తుమ్మ దేవేందర్ ఉన్నారు.

• ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు ముమ్మర ప్రచారం చేశారు. వినోద్‌కుమార్‌ను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఉప్పుల మల్లేశం, నాయకులు మందాటి రాము, గుళ్లపల్లి నర్సింహారెడ్డి ఉన్నారు.

• బోయినపల్లి మండలంలో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా పలు గ్రామాల్లో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ నాయకులు చెన్నాడి అమిత్‌కుమార్, మాజీ ఎంపీపీలు సత్తినేని భాగ్యలత, సత్తినేని మాధవు, మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, నాయకుడు డబ్బు సృజన్‌రెడ్డి ఉన్నారు.

### బీఆర్ఎస్‌తో సమగ్రాభివృద్ధి: కొండూరి


గంభీరావుపేట, ఏప్రిల్ 29: గ్రామీణ ప్రాంతాల్లో 60ఏండ్లలో జరగని అభివృద్ధిని కేవలం పదేండ్లలో బీఆర్ఎస్‌తోనే సాధ్యమైందని, పనిచేసే వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని ఈ ప్రాంతాన్ని సమగ్రాభివృద్ధి చేసుకుందామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన గోరంటాలలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, సుతారి సంపూర్ణ, కొత్తింటి హన్మంతరెడ్డి, కొలుముల బాల్‌రెడ్డి, సురేందర్, గంద్యాడపు రాజు, గడ్డి హరీశ్, జంగంపల్లి శేఖర్ గౌడ్, సుతారి బాలరాజు ఉన్నారు.

### వినోదన్నతోనే అభివృద్ధి: సిద్ధం వేణు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 29: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌తోనే అభివృద్ధి సాధ్యమని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. సోమవారం ఆయన కందికట్కూర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించి, మాట్లాడారు. కరీంనగర్ నుంచి మనోహరాబాద్ వరకు రైల్వేలైన్ మంజూరు, కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రదాత వినోద్‌కుమార్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా ర్యాగళ్ల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్ వేణురావు, పరశురాం, వెంకటేశం, శేఖర్, తదితరులు ఉన్నారు.

### హనుమాన్ ఆలయంలో పూజలు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 29: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ భారీ మెజార్టీతో గెలువాలని సిరిసిల్ల మున్సిపల్ ఎనిమిదో వార్డు పరిధిలోని పెద్దూరు హనుమాన్ ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు పూజలు చేశారు. తర్వాత తఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, నాయకులు ఎరవెల్లి వెంకటరమణారావు, మేడుదుల దేవయ్య, రాజు ఉన్నారు.


సిరిసిల్ల రూరల్: ఆలయంలో పూజలు చేస్తున్న కౌన్సిలర్ సత్యనారాయణ, నాయకులు

## పని చేసే నాయకుడికే పట్టం కట్టండి

- వినోద్‌కుమార్ సతీమణి మాధవి

వీర్నపల్లి, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల్లో పని చేసే నాయకుడికే పట్టం కట్టాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ మాధవి పిలుపునిచ్చారు. మండల కేంద్రంతోపాటు భూక్యాతండా, బావుసింగ్‌నాయక్‌తండా, ఎర్రగడ్డతండాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమతో కలిసి ఉపాధిహామీ కూలీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ, పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక ఉంటేనే నిధులు తీసుకురావడం సాధ్యమవుతుందని చెప్పారు. మారుమూల వీర్నపల్లి గ్రామాన్ని వినోద్‌కుమార్ దత్తత తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజలను ఓటడిగే హక్కు వినోద్‌కుమార్‌కే ఉందన్నారు. ఇక్కడ జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, యువజన విభాగం మండలాధ్యక్షుడు దేవరాజు, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు గుగులోత్ కళ, నాయకులు ఎడ్ల సాగర్, శ్రీరాంనాయక్, రవి, రఫీ, గజన్, దేవరాజు ఉన్నారు.


ఇల్లంతకుంట: కందికట్కూర్‌లో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు




కోనరావుపేట/బోయినపల్లి: ధర్మారం, కోరెంల్ లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## వినోద్‌కుమార్ గెలుపు ఖాయం


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు రవిగౌడ్

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 29: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో వినోద్‌కుమార్ కీలక పాత్ర పోషించారన్నారు. 2014లో ఎంపీగా గెలిచిన తర్వాత వేల కోట్ల నిధులతో ఈ ప్రాంతాన్ని ఎనలేని అభివృద్ధి చేశారన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ తరఫున ప్రశ్నించే గొంతుక వినోదన్ననే పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్న ఎంపీ సంజయ్ సిరిసిల్లలో నేతన్నల కోసం, వేములవాడ ఆలయానికి రూపాయి కూడా తీసుకురాలేదని, మళ్లీ ఏం ముఖం పెట్టుకుని ఓట్లు అడుగడానికి వస్తారని ప్రశ్నించారు. ఇక కాంగ్రెస్ మాయమాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. గతంలో మాదిరిగా ఎన్ని కుట్రలు పన్నిన కరీంనగర్ పార్లమెంట్‌పై గులాబీ జెండా ఎగురబోతుందన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు మట్టె శ్రీనివాస్, నవీన్, గౌరు రాకేశ్, కోడం వెంకటేశ్, ఒగ్గు అరవింద్, రోహిత్, నవీన్, సందీప్, తదితరులు ఉన్నారు.

### భారీ మెజార్టీ అందించాలి

ఇల్లంతకుంట, ఏప్రిల్29: కరీంనగర్ ఎంపీగా వినోద్‌కుమార్‌కు భారీ మెజార్టీ అందించాలని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బుర్ర సూర్యాగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో ఎంపీగా చేసిన అభివృద్ధిని, ప్రస్తుతం ఎంపీ బండి సంజయ్ చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేసి వినోద్‌కుమార్ గెలిపించడానికి కృషి చేయాలన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య

వేములవాడ, ఏప్రిల్ 29: కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వేలైన్ బాధిత రైతు కుటుంబాలను ఆదుకోవాలని, రైల్వే లైన్ బాధితుడిగా వేములవాడ రాజన్న క్షేత్రానికి రానున్న ప్రధాని మోదీని కోరుతామని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రంలో విలేకరులతో మాట్లాడారు. గత రాష్ట్ర ప్రభుత్వం కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ ప్రకటించడమే కాకుం డా భూములను కూడా సేకరించిందని చెప్పా రు. పట్టణంలోని గుడి చెరువు కింద 148మంది రైతుల నుంచి 178ఎకరాల ఆయకట్టు భూ ములు సేకరిస్తున్నారని తెలిపారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని.. మార్కెట్ రేట్‌కు అనుగుణంగా మూడింతలు అధిక పరిహారం ఇచ్చి భూములు తీసుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వేములవాడకు వస్తున్న ప్రధానిని కలిసి తమ సమస్యలు విన్నవిస్తామని తెలిపారు. ఇక్కడ కూరగాయ ల దేవయ్య, తిరుపతి, మల్లే శం, మిట్ట నర్స య్య, రెండు మిద్దెల వేణు, లింగంపల్లి రాజు, అన్నారపు అంజయ్య, సుమన్ ఉన్నారు.


మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య

### బెల్టుషాపులకు మద్యం విక్రయిస్తే చర్యలు

వేములవాడ, ఏప్రిల్ 29: బెల్టుషాపులకు మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని బెల్టుషాపులపై దాడులు నిర్వహించి, ₹3.12లక్షల విలువైన మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

### క్రీడా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 29: జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో మే 3 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఉచితంగా అందించే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. శిక్షణ శిబిరంలో భాగంగా కరాటే, యోగా, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్, బాస్కెట్‌బాల్. విలువిద్య (ఆర్చరీ), కబడ్డీ, అథ్లెటిక్స్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. సిరిసిల్లలోని రాజీవ్‌నగర్ మినీ స్టేడియంలో ఉదయం 6నుంచి 8గంటల వరకు, సాయంత్రం 5నుంచి రాత్రి 7గంటల వరకు ఉచిత శిక్షణ శిబిరాలు కొనసాగుతాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఏ రాందాస్‌ను ఫోన్ ద్వారా (90594 65889, 75692 07411) సంప్రదించాలని సూచించారు.

### చందుర్తి మాజీ సర్పంచ్ మృతి

చందుర్తి, ఏప్రిల్ 29: చందుర్తి మాజీ సర్పంచ్ మర్రి మల్లేశం ఆదివారం రాత్రి ట్రాక్టర్ నడుపుతూ కిందపడ్డాడు. ఈ క్రమంలో స్థానికులు దవాఖానకు తీసుకెళ్లగా, చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. కాగా, మల్లేశం 2004నుంచి ఐదేండ్ల పాటు చందుర్తి సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి కృషిచేశారు. అందరితో ఆత్మీయంగా ఉండే మల్లేశం మృతి చెందడం పలువురిని కలిచివేసింది.

### నేడు 'పది' ఫలితాలు

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 29 : పదో తరగతి ఫలితాలు మంగళవారం విడుదల కానున్నాయి. ఉదయం 11 గంటలకు విద్యాశాఖ అధికారులు ఆన్‌లైన్‌లో ఫలితాలను వెల్లడించనున్నారు. కాగా, పరీక్ష ఫలితాలు వచ్చిన తర్వాత విద్యార్థులు మానసిక ఆందోళనకు గురి కావద్దని, మనో ధైర్యంతో ఫలితాలు ఎలా వచ్చినా స్వీకరించేలా ఉండాలని అసోసియేషన్ ఆఫ్ రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ మేరకు మానసికంగా ఆందోళనగా ఉన్న విద్యార్థుల కోసం ఉచిత ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఉదయం 11 నుంచి రాత్రి 8 గంటల వరకు 97039 35321 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

### పరిమిత అర్జిత సేవల టికెట్లపై ఆగ్రహం

వేములవాడ, ఏప్రిల్ 29: వేములవాడ రాజన్న ఆలయంలో స్వామివారి నిత్య కల్యాణం అర్జిత సేవల టికెట్ల పరిమితి కేటాయింపుపై సోమవారం భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. స్వామివారి నిత్య కల్యాణం అర్జిత సేవలను కళాభవన్‌లో నిర్వహిస్తుంటారు. ₹1,500 స్వామివారి కల్యాణం టికెట్ పొందిన దంపతులతోపాటు మరో ఒకరిద్దరిని అనుమతిస్తుంటారు. టికెట్‌తోపాటు శాశ్వత కల్యాణం, ఆన్‌లైన్ ద్వారా సేవా టికెట్లు పొందిన భక్తులు నిత్య కల్యాణంలో పాల్గొనే అవకాశం ఉంటుంది. అయితే కళాభవన్‌లో మాత్రం 300మంది భక్తులు మాత్రమే కూర్చునే వీలుండగా, 150 టికెట్ల వరకు అనుమతిస్తుంటారు. సోమవారం 157టికెట్లు, నాలుగు శాశ్వత కల్యాణం టికెట్లు వచ్చాయి. దీంతో టికెట్ల నిలిపివేయడంతో బుకింగ్ కౌంటర్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగిపై భక్తులు దాడికి యత్నించారు. విషయాన్ని సంబంధిత పర్యవేక్షకులు, ఇన్‌స్పెక్టర్లకు సమాచారం అందించిన ఎవరూ అందుబాటులోకి రాలేదు. అకౌంట్స్ విభాగం ఏఈవో నవీన్ భక్తులతో మాట్లాడి వివాదాన్ని సద్దుమణిచారు. రద్దీని దృష్టిలో పెట్టుకొని టికెట్ల కేటాయింపు, పర్యవేక్షణను పకడ్బందీగా నిర్వహించాలని భక్తులు డిమాండ్ చేశారు.

### లక్ష్యం మేరకు సీఎంఆర్ ఇవ్వాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 29: నిర్దేశించిన లక్ష్యం మేరకు సీఎంఆర్ ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆదేశించారు. 2023–24 ఖరీఫ్ సీఎంఆర్ ఎఫ్‌సీఐకి ఇవ్వడంపై జిల్లాలోని 68 రా రైస్ మిల్లుల యజమానులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని రా రైస్ మిల్లులకు ఇచ్చిన ధాన్యం వివరాలు తెలియజేస్తూ ఇప్పటిదాకా ఎంత సీఎంఆర్ ఇచ్చారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. 2023–24 ఖరీఫ్ సీజన్‌లో ఆయా రా రైస్ మిల్లులకు కలిపి మొత్తం 1,44,571 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇచ్చామని, 96,690 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ఇవ్వాల్సి ఉందని వెల్లడించారు. ఇప్పటిదాకా సీఎంఆర్ ఇవ్వని రైస్ మిల్లుల జాబితా తయారు చేయాలని సూచించారు. వారం తర్వాత కూడా సీఎంఆర్ ఇవ్వకపోతే వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ జితేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

### వేతనంతో కూడిన సెలవు అమలు చేయాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 29: ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని వాణిజ్య, వ్యాపార సంస్థలలో పని చేస్తున్న కార్మికులందరికీ మే ఒకటో తేదీన వేతనంతో కూడిన సెలవు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా లేబర్ అధికారి రఫీ వినతిపత్రం అందించారు. ఇక్కడ జిల్లా కార్యదర్శి కోడం రమణ, సహాయ కార్యదర్శి యేలిగేటి రాజశేఖర్, అన్నల్‌దాస్ గణేశ్, తదితరులు ఉన్నారు.

### బ్యాంకు మిత్రపై చర్యలు తీసుకోవాలి

కోనరావుపేట, ఏప్రిల్ 29: కనగర్తిలో బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు మిత్ర నిర్వాహకురాలు తడుక వసంతపై చర్యలు తీసుకోవాలని బ్యాంక్ మేనేజర్‌కు సోమవారం ఖాతాదారులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డబ్బుల కోసం వెళ్తే కనగర్తి, ధర్మారం, పల్లిమక్త గ్రామాలకు బీసీ పాయింట్ నిర్వాహకురాలు వసంత నగదు డ్రా చేసేందుకు వెళ్లినప్పుడు వేలిముద్ర పెట్టడంతో అవసరమున్న మేర డబ్బు ఇవ్వడంతోపాటు అదనంగా డ్రా చేసి వాడుకుంటుందని విమర్శించారు. తాము ఇదేంటని ప్రశ్నించగా, దురుసుగా మాట్లాడుతున్నదని తెలిపారు. ఇటీవల కనగర్తికి చెందిన నార్ల భూమయ్య తన ఖాతా నుంచి ఏప్రిల్ 6న రూ.5వేలు డ్రా చేసి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు. ఇక్కడ సింగిల్ విండో వైస్‌చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, డెయిరీ చైర్మన్ జిల్లెల లక్ష్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వంగపల్లి దేవరాజ్ ఉన్నారు.

### నీటి ఎద్దడి లేకుండా చర్యలు


వేములవాడ రూరల్, ఏప్రిల్ 29: గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బండ మల్లేశం సూచించారు. వేములవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు తమ ఏజెండా అంశాలను వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశానుసారం గ్రామాల్లో తాగునీటి సమస్యల్లేకుండా చూడాలన్నారు. ఇక్కడ ఎంపీడీవో శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజు, వైస్ ఎంపీపీ జక్కుల కవిత, ఎంపీటీసీలు శ్యామల, నర్సవ్వ, తదితరులు ఉన్నారు.

### కల్యాణం.. కమనీయం


స్వామివారిని దర్శించుకుంటున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

చందుర్తి, ఏప్రిల్ 29: అనంతపల్లిలోని రామాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సీతారాముల కల్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని ప్రముఖ న్యాయవాది జువ్వాడి వెంకటేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించగా, భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జడ్పీటీసీ నాగం కుమార్, ఎంపీపీ బైరగోని లావణ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మాజీ సర్పంచులు ఐతం అంజయ్య, దేవేంద్ర, నాయకులు అల్లాడి రమేశ్, పరశురాములు, శ్రీనివాస్, మోహన్, హరీశ్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

### పోటెత్తిన భక్తజనం


రాజన్న ఆలయంలో భక్తులు

వేములవాడ టౌన్, ఏప్రిల్ 29: వేములవాడ రాజన్న ఆలయం సోమవారం భక్తులతో పోటెత్తింది. వేకువజాము నుంచే భక్తులు పవిత్రస్నానాలు ఆచరించి కోడెమొక్కు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం నాలుగు గంటల సమయం పట్టింది. రాజన్నను 40వేలకు పైగా భక్తులు దర్శించుకోగా, సుమారు రూ.28లక్షల ఆదాయం సమకూరిందని అధికారులు వెల్లడించారు. భీమేశ్వరాలయం, బద్ది పోచమ్మ, నగరేశ్వరాలయాల్లో కూడా రద్దీ నెలకొన్నది.

### పోస్టర్ ఆవిష్కరణ

కోనరావుపేట, ఏప్రిల్ 29: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏఐటీయూసీ పోస్టర్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆవిష్కరించారు. ఏఐటీయూసీ మే డేను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఇక్కడ భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు బైండ్ల శ్రీను, కార్యదర్శి బొల్లె బాబు, తదితరులు ఉన్నారు.

### వాలీబాల్ పోటీల్లో ప్రతిభ

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 29: బొప్పాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పాఠశాలల ఆహ్వానిత వాలీబాల్ పోటీల్లో సత్తాచాటారని పీడీ ప్రభాకర్ తెలిపారు. విద్యార్థినులను సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ రమాకాంత్ సోమవారం అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194